RNI No: APTEL /25/A2860

సీమ వార్త సాయంకాలం

అనంతపురం | సంపుటి : 1 | సంచిక : 76 | పేజీలు : 4 | గురువారం 17 సెప్టెంబర్ 2026 | ఎడిటర్ : బీరే ఈశ్వరయ్య | వెల : 2/-



మోదీ ప్రసంగాల్లో జెన్-జీ స్లాంగ్..

ప్రసంగాల్లో జెన్-జీ స్లాంగ్ వాడుతున్న ప్రధాని మోదీ

యువతకు చేరువయ్యేందుకు కొత్త కమ్యూనికేషన్ వ్యూహం

'ఫ్లెక్స్', 'ఫోమో', 'ఓజీ' వంటి పదాల వినియోగం

ఎన్ఆర్సీసీ, ఇండియా-డెన్మార్క్ సదస్సుల్లో ఈ పదాల ప్రస్తావన

యువ ఓటర్లను ఆకర్షించడమే ప్రధాన లక్ష్యంగా విశ్లేషణ

వారణాసిలో చంద్రబాబు వాగ్ధాటి

- VKS మంత్రంతో సభికులను అలరించిన ఏపీ సీఎం
- వారణాసిలో ప్రధాని మోదీ జన్మదిన వేడుకల్లో చంద్రబాబు
- మోదీ పాలనను వివరిస్తూ VKS మంత్రాన్ని ఆవిష్కరించిన సీఎం
- కాశీలో బాలాజీ ఆలయానికి 10 ఎకరాలు కేటాయించాలని విజ్ఞప్తి
- చంద్రబాబు ప్రసంగానికి రాజ్‌నాథ్ సింగ్ ప్రత్యేక అభినందనలు
- ఎన్డీఏ బంధం చెక్కుచెదరదని, ఏపీకి అండగా నిలిచారని స్పష్టీకరణ





జేఈఈ మెయిన్-2027 తేదీలు వచ్చేశాయి!

- వచ్చే ఏడాది రెండు సెషన్లలో పరీక్షల నిర్వహణ
- జనవరి 22 నుంచి తొలి విడత పరీక్షలు
- ఏప్రిల్ లో సెకండ్ సెషన్ పరీక్షలు
- అక్టోబర్ 2026లో ప్రారంభం కానున్న రిజిస్ట్రేషన్లు

అన్యాయాన్ని ఎదిరించడం తెలంగాణ గడ్డ స్వభావం

- "నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ప్రాణాలకు తెగించి పోరాడిన యోధులకు తెలంగాణ పుట్టినిల్లు.
- అస్థిత్వం, ఆత్మగౌరవం, హక్కుల కోసం ఈ నేల చైతన్యాన్ని రగిల్చింది
- సుదీర్ఘ పోరాట చరిత్రలో సెప్టెంబర్ 17కు ప్రత్యేక స్థానముంది
- నిజాం పాలనలో హైదరాబాద్ ప్రపంచ స్థాయి గుర్తింపు పొందింది.



హైదరాబాద్

తరతరాల అణచివేత, దోపిడీ, పెత్తందారీ విధానాలపై ధిక్కార స్వరం వినిపించిన నేల తెలంగాణ అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రజల స్వేచ్ఛ, ఆత్మగౌరవం, హక్కుల కోసం పోరాడిన యోధులకు నివాళులర్పిస్తున్నట్లు చెప్పారు. ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా నాంపల్లి పబ్లిక్ గార్డెన్స్‌లో నిర్వహించిన కార్యక్రమంలో సీఎం మాట్లాడారు. "నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ప్రాణాలకు తెగించి పోరాడిన యోధులకు తెలంగాణ పుట్టినిల్లు. అస్థిత్వం, ఆత్మగౌరవం, హక్కుల కోసం ఈ నేల చైతన్యాన్ని రగిల్చింది. సమ్మక్క-సారలమ్మ పోరాటం నుంచి సాయుధ పోరాటం వరకు అన్యాయాన్ని ఎదిరించడం ఈ గడ్డ స్వభావం. సుదీర్ఘ పోరాట చరిత్రలో సెప్టెంబర్ 17కు ప్రత్యేక స్థానముంది. నిజాం పాలనలో హైదరాబాద్ ప్రపంచ స్థాయి గుర్తింపు పొందింది. అదే సమయంలో గ్రామీణ తెలంగాణలో భూస్వామ్య దోపిడీ, వెట్టిచాకిరి, అణచివేతలు.. చివరి దశలో రజాకారుల దౌర్జన్యాలు ప్రజలను కల్లోల పరిచాయి. భారతదేశంలో అంతర్భాగం కావాలన్న ఆకాంక్ష ప్రజల్లో బలపడింది. రజాకారుల ఆగడాలకు వ్యతిరేకంగా భూమి, భుక్తి కోసం కమ్యూనిస్టులు పోరాడారు.



తెలంగాణలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు

- ఓటర్ల జాబితా షెడ్యూల్ విడుదల
- పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటర్ల జాబితా తయారీకి షెడ్యూల్ విడుదల
- మహబూబ్‌నగర్, వరంగల్ నియోజకవర్గాలకు ఎన్నికల ప్రక్రియ
- సెప్టెంబర్ 20 నుంచి నవంబర్ 6 వరకు దరఖాస్తుల స్వీకరణ
- పాత ఓటర్లు కూడా మళ్లీ కొత్తగా నమోదు చేసుకోవాలని స్పష్టం
- డిసెంబర్ 30న తుది ఓటర్ల జాబితా ప్రకటన



టాటా సన్స్‌లో కీలక మలుపు


- చైర్మన్‌గా చంద్రశేఖరన్‌కు మరో ఐదేళ్ల పొడిగింపు!
- చంద్రశేఖరన్‌కు మరో ఐదేళ్లు ఇవ్వాలని బోర్డు మద్దతు
- టాటా సన్స్ లిస్టింగ్‌కు బోర్డు ఆమోదం
- రెండు ప్రతిపాదనలను నోయెల్ టాటా వ్యతిరేకించినట్లు సమాచారం
- ఆర్‌బీఐ ఆదేశాలతో వేగం పుంజుకున్న లిస్టింగ్ ప్రక్రియ
- పదవి కొనసాగబోనని ఆగస్టులో ప్రకటించిన చంద్రశేఖరన్
- బోర్డు నిర్ణయంతో టాటా సన్స్‌లో నాయకత్వంపై మలుపు

మాజీ సీఎంకు ఉన్నది 67 ఎకరాలే

- కేసీఆర్‌కు 1,000 ఎకరాల ఫామ్‌హౌస్ ఉందనడంపై కేటీఆర్ ఆగ్రహం
- పుట్టక నుంచి తమ ఆస్తులపై విచారణకు సిద్ధమని ప్రకటన
- మీ ఆస్తులపైనా విచారణకు సిద్ధమా అంటూ రేవంత్‌కు సవాల్
- సీఎం రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలని డిమాండ్

కేసీఆర్ ఫామ్‌హౌస్‌పై ప్రభుత్వ దృష్టి

- రంగంలోకి రెవెన్యూ అధికారులు
- కేసీఆర్ ఫామ్‌హౌస్ భూములపై ప్రభుత్వం చర్యలు
- సమీపంలోని ప్రభుత్వ భూములపై రెవెన్యూ అధికారుల ఆరా
- సర్వే నంబర్లు, పాత రికార్డుల సేకరణ
- అసెంబ్లీలో సీఎం రేవంత్ ప్రకటనతో కదలిక



హైదరాబాద్

మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు చెందిన ఫామ్‌హౌస్ భూములపై తెలంగాణ ప్రభుత్వం దృష్టి సారించింది. సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం ఎర్రవల్లిలోని కేసీఆర్ వ్యవసాయ క్షేత్రం సమీపంలో ఉన్న ప్రభుత్వ భూముల వివరాలను రెవెన్యూ అధికారులు సేకరిస్తున్నారు. ఈ మేరకు క్షేత్రస్థాయిలో నివేదికలు సిద్ధం చేస్తున్నారు. ఫామ్‌హౌస్‌కు సమీపంలో ఉన్న ప్రభుత్వ భూముల సర్వే నంబర్లు, గతంలో ఆ భూములను సాగు చేసిన రైతుల పేర్లు, ప్రస్తుత భూ రికార్డుల వివరాలతో అధికారులు సమగ్ర నివేదికలను రూపొందిస్తున్నారు. కేసీఆర్ ఫామ్‌హౌస్ భూములపై విచారణ జరిపిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ప్రకటించిన విషయం తెలిసిందే. ఆ ప్రకటనకు అనుగుణంగానే అధికారులు ఇప్పుడు చర్యలు ప్రారంభించారు. ఇందులో భాగంగానే ఎర్రవల్లిలోని వ్యవసాయ క్షేత్రంపై దృష్టి పెట్టారు. కేసీఆర్ భూముల విస్తీర్ణం, వాటి స్వరూపంపై - మిగతా 3లో

పదే పదే ప్రెస్‌మీట్లు పెట్టి నిరాధార వ్యాఖ్యలు చేస్తున్నారు



- జగన్ పై అనిత ఫైర్
- డీఎస్సీ నియామకాలపై అసత్య ప్రచారాలు చేస్తున్నారని అనిత మండిపాటు
- డీఎస్సీ పూర్తయిన ఏడాది తర్వాత బురద చల్లుతున్నారని ఆగ్రహం
- వాస్తవాలు ఏమిటో ప్రజలకు తెలుసని వ్యాఖ్య

అమరావతి

ఏపీలో డీఎస్సీ నియామకాలపై వైసీపీ చేస్తున్న ఆరోపణలపై రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత, టీడీపీ అధికార ప్రతినిధి అప్పసాని రాజేశ్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. డీఎస్సీ ప్రక్రియ పూర్తయి ఏడాది గడిచిన తర్వాత, కూటమి ప్రభుత్వంపై బురద చల్లేందుకు వైసీపీ నాయకులు అసత్యాలు ప్రచారం చేస్తున్నారని అనిత మండిపడ్డారు. వైసీపీ అధినేత జగన్ పదే పదే ప్రెస్‌మీట్లు పెట్టి నిరాధారమైన వ్యాఖ్యలు చేయడం అలవాటుగా మార్చుకున్నారని, అసలు వాస్తవాలు ఏమిటో ప్రజలకు స్పష్టంగా తెలుసని అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలే వీరికి తగిన బుద్ధి చెబుతారని స్పష్టం చేశారు. మరోవైపు, ఏపీపీఎస్సీ కుంభకోణం నుంచి ప్రజల దృష్టిని మళ్లించడానికే వైసీపీ ఈ రాద్ధాంతం చేస్తోందని అప్పసాని రాజేశ్ ఆరోపించారు. డీఎస్సీ నియామకాలను అడ్డుకునేందుకు వైసీపీ నేతలు వేసిన 320 - మిగతా 3లో

గురువారం 17 సెప్టెంబర్ 2026

సీమ వార్త సాయంకాలం

అనంతపురం జిల్లా/ సత్యసాయి (పుట్టపర్తి) జిల్లా

క్లీన్ అండ్ గ్రీన్ అనంతనే లక్ష్యం..!!

నగరంలో 'స్వచ్ఛతా హి సేవా' ర్యాలీ.

ర్యాలీలో పాల్గొన్న... ఎమ్మెల్యే దగ్గుపాటి, ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ.

ప్లాస్టిక్ రహిత, పరిశుభ్రమైన నగరమే మా లక్ష్యం

ప్రజల భాగస్వామ్యంతోనే స్వచ్ఛాంధ్ర, స్వచ్ఛ భారత్ సాధ్యం.. ఎమ్మెల్యే దగ్గుపాటి

స్వచ్ఛతా హి సేవాలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలి.. ఎంపీ అంబికా



అనంతలో... అసెంబ్లీ మైనార్టీ సంక్షేమ టీం..!!

....అనంతపురంలో ఆంధ్రప్రదేశ్ శాసనసభ మైనారిటీల సంక్షేమ కమిటీ పర్యటన.







అనంతపురం సెప్టెంబర్ 17 సీమ వార్త సాయంత్రం.

ఎస్కేయూలో వైస్-ఛాన్సలర్, అధికారులతో సమావేశం అయిన శాసనసభ మైనారిటీల సంక్షేమ కమిటీ.అనంత పురం శ్రీ కృష్ణ దేవరాయ విశ్వ విద్యాలయం లోని సెనెట్ హాల్‌లో మైనారిటీలకు రిజర్వేషన్ల అమలు నిమిత్తం విశ్వవిద్యాలయం వైస్-ఛాన్సలర్, అధికారులతో



సమావేశం అయిన ఆంధ్రప్రదేశ్ శాసనసభ మైనారిటీల సంక్షేమ కమిటీ ఛైర్మన్ మహమ్మద్ నసీర్ అహ్మద్, కమిటీ సభ్యులు దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్, కాంట్రాక్టర్ ఐజాక్ బాషా.ఈ సమావేశంలో పాల్గొన్న ఎస్కేయూ వైస్ ఛాన్సలర్ ఎం.వి.ఆర్.జ్యోతి కుమార్, రిజిస్ట్రర్ ఈ.రమేష్ బాబు, కన్వీనర్ సత్యనారాయణ, కమిటీ మెంబర్లు డా.ఐజాక్, డా.షాషావలి, ఇలియాస్, ఫణిత్ రాజ్, ఆర్ట్స్ ఁ సైన్స్ కాలేజ్ ప్రిన్సిపాల్ ఆంజనేయులు, సెక్షన్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు, జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి జి.రామసుబ్బారెడ్డి, మైనార్టీ విద్యార్థులు, తదితరులు.

విశ్వకర్మ స్ఫూర్తితో కూటమి పాలన..!!

మంత్రి కార్యాలయంలో ....మంత్రి సవిత చేతుల మీదుగా విశ్వకర్మ జయంతి వేడుకలు.

నాడు అన్ని యుగాలకు విశ్వకర్మే స్ఫూర్తి...నేడు అభినవ విశ్వకర్మ బాబు.



పెనుకొండ సెప్టెంబర్ 17 సీమ వార్త సాయంత్రం

సువర్ణ లంకా నగరం, ద్వారక, ఇంద్రప్రస్థం వంటి అద్భుత నగరాలను నిర్మించిన విరాట్ విశ్వకర్మ స్ఫూర్తితో కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తోందని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. చేతి వృత్తుదారులకు ఆర్థిక మేలు కలిగేలా పథకాలు రూపొందిస్తూ, అభినవ విశ్వకర్మగా రాజధాని అమరావతితో పాటు రాష్ట్ర వ్యాప్తంగా సాగునీటి ప్రాజెక్టులను సీఎం చంద్రబాబునాయుడు నిర్మిస్తున్నారన్నారు. విరాట్ విశ్వకర్మ జయంతి సందర్భంగా శ్రీసత్యసాయి జిల్లా పెనుకొండలోని క్యాంపు కార్యాలయంలో గురువారం ఆయన చిత్రపటానికి మంత్రి సవిత పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, శిల్పులు, వృత్తి నిపుణులు, కార్మికులకు ఆద్యుడు విశ్వకర్మ భగవానుడు అని అన్నారు. హిందూ పురాణాల ప్రకారం సత్యయుగంలో దేవతల నివాసానికి స్వర్గలోకం, త్రేతాయుగంలో సువర్ణ లంకను, ద్వాపర యుగంలో ద్వారక నగరాన్ని, కలియుగంలో హస్తినాపురం, ఇంద్రప్రస్థం, పాండవులు నివసించిన మయసభను విశ్వకర్మ నిర్మించారన్నారు. విశ్వకర్మ స్ఫూర్తితో సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తోందన్నారు. చేతి వృత్తుదారులకు సీఎం చంద్రబాబు అండగా ఉంటూ, గీత, వడ్డెర, చేనేత, ఇతర వృత్తులకు ఆర్థిక మేలు చేకూరేలా సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారన్నారు. త్వరలో రూ.1000 కోట్లతో ఆదరణ 3.0 పథకానికి శ్రీకారం చుట్టనున్నారన్నారు. అభినవ - మిగతా3లో

ఏడుపు తెప్పిస్తున్న ఎర్ర బస్సు..!!

.....బస్టాప్‌లో ఆగని ఆర్టీసీ బస్సులు- ప్రభుత్వ పాలిటెక్నిక్ విద్యార్థుల అవస్థలు


...10 కిలోమీటర్ల ప్రయాణానికి గంటల నిరీక్షణ.. కళాశాల వేళల్లో ప్రత్యేక బస్సులు నడపాలని విజ్ఞప్తి.

అల్ట్రా పల్లె వెలుగు బస్సుల్లో స్టూడెంట్ బస్సు పాసులను అనుమతించాలి.

.....విద్యార్థుల సమస్యపై ఎమ్మెల్యే, విద్యాశాఖ మంత్రి స్పందించాలని వేడుకోలు

కళ్యాణదుర్గం, సెప్టెంబర్ 17 (సీమవార్త సాయంకాలం):

కళ్యాణదుర్గం నుంచి బోరంపల్లి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలకు వెళ్లే విద్యార్థులకు ఆర్టీసీ బస్సుల కొరత, బస్టాప్‌లలో బస్సులు నిలపకపోవడం తీవ్ర ఇబ్బందిగా మారింది. కేవలం 10 కిలోమీటర్ల దూరంలో ఉన్న కళాశాలకు చేరుకోవడానికి విద్యార్థులు గంటల తరబడి బస్టాపుల్లో వేచి ఉండాల్సి వస్తుండటంతో వారి విద్యాభ్యాసంపై ప్రభావం పడుతోంది. బోరంపల్లి పాలిటెక్నిక్ కళాశాలలో కళ్యాణదుర్గం నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాలకు చెందిన సుమారు 450 మంది విద్యార్థులు సాంకేతిక విద్యను అభ్యసిస్తున్నారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు తరగతులు జరుగుతుండటంతో విద్యార్థులకు నిర్దిష్ట సమయానికి కళాశాలకు చేరుకోవడం, తరగతులు ముగిసిన వెంటనే ఇళ్లకు చేరుకోవడం ఎంతో అవసరం. అయితే కళ్యాణదుర్గం నుంచి బోరంపల్లి మార్గంలో విద్యార్థుల అవసరాలకు అనుగుణంగా బస్సు సౌకర్యం లేకపోవడం, బస్టాపుల్లో బస్సులు ఆపకపోవడం సమస్యగా మారింది. కళ్యాణదుర్గం ఆర్టీసీ బస్టాండ్‌తో పాటు టీ సర్కిల్, తాలూకా కార్యాలయం, ఎంపీడీవో కార్యాలయం ప్రాంతాల్లో విద్యార్థులు బస్సుల కోసం వేచి ఉంటున్నారు. ఉదయం తాలూకా కార్యాలయం వద్ద 9 గంటల నుంచే విద్యార్థులు బస్సుల కోసం నిరీక్షిస్తున్నా, రద్దీ కారణంగా కొన్ని బస్సులు బస్టాప్‌లో నిలవకుండానే - మిగతా3లో





సీమ వార్త సాయంకాలం
గురువారం 17
సెప్టెంబర్ 2026

టాటా సన్స్‌లో కీలక మలుపు..

టాటా గ్రూప్ భవిష్యత్ నాయకత్వంపై నెలకొన్న ఉత్కంఠకు తెరపడేలా కీలక పరిణామం చోటుచేసుకుంది. టాటా సన్స్ ఛైర్మన్ ఎన్. చంద్రశేఖరన్‌కు మరో ఐదేళ్ల పదవీకాలం ఇవ్వడంతో పాటు కంపెనీని స్టాక్ మార్కెట్‌లో లిస్ట్ చేసేందుకు బోర్డు ఆమోదం తెలిపింది. అయితే ఈ రెండు ప్రతిపాదనలను టాటా ట్రస్ట్స్ ఛైర్మన్ నోయెల్ టాటా వ్యతిరేకించినట్లు ఎన్‌డీటీవీ ప్రాఫిట్ కథనం పేర్కొంది.

నోయెల్ టాటా అభ్యంతరం

టాటా ట్రస్ట్స్ తరఫున బోర్డులో నోయెల్ టాటాకు వీటో హక్కు ఉంది. చంద్రశేఖరన్ కొనసాగింపుతో పాటు లిస్టింగ్ ప్రతిపాదనపై ఆయన అసమ్మతి వ్యక్తం చేసినట్లు సమాచారం. తన వీటో అధికారాన్ని ఉపయోగించి తీర్మానాలను అడ్డుకునేందుకు ప్రయత్నించినా, ఇతర బోర్డు సభ్యుల మద్దతుతో ప్రతిపాదనలు ఆమోదం పొందినట్లు కథనం తెలిపింది.

ఆర్‌బీఐ ఆదేశాలతో లిస్టింగ్

టాటా సన్స్ లిస్టింగ్ అంశం కొంతకాలంగా పెండింగ్‌లో ఉంది. ఆర్‌బీఐ తాజాగా కంపెనీ లిస్టింగ్ ప్రక్రియను ముందుకు తీసుకెళ్లాలని ఆదేశించింది. 2022లో టాటా సన్స్‌ను 'అప్పర్ లేయర్' ఎన్‌బీఎఫ్‌సీగా ఆర్‌బీఐ గుర్తించింది. దీంతో మూడేళ్లలోగా స్టాక్ మార్కెట్‌లో లిస్ట్ చేయాల్సిన నిబంధన ఏర్పడింది.

చంద్రశేఖరన్ పదవీకాలం

చంద్రశేఖరన్ 2017 ఫిబ్రవరిలో టాటా సన్స్ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టారు. 2022లో ఆయనకు రెండోసారి ఐదేళ్ల పదవీకాలం లభించింది. అది 2027 ఫిబ్రవరి 20తో ముగియాల్సి ఉంది. అయితే మరోసారి బాధ్యతలు చేపట్టబోనని ఆయన ఈ ఏడాది ఆగస్టులో బోర్డుకు తెలియజేశారు.

మళ్లీ నాయకత్వంపై మలుపు

టాటా గ్రూప్‌లో వ్యాపారాల పనితీరు, మూలధన కేటాయింపుపై నోయెల్ టాటా ఆందోళనలు వ్యక్తం చేసినట్లు సమాచారం. ముఖ్యంగా ఎయిరిండియా, టాటా డిజిటల్ అంశాలు చర్చకు వచ్చాయి. దీంతో చంద్రశేఖరన్ వారసుడి ఎంపికపై టాటా ట్రస్ట్స్ కసరత్తు ప్రారంభించింది. ఇప్పుడు బోర్డు నిర్ణయంతో ఆ వ్యవహారం మరో మలుపు తిరిగింది.

ఏజీఎంలో తొలిసారి అంతరాయం


ఆగస్టులో జరిగిన టాటా సన్స్ వార్షిక సర్వసభ్య సమావేశం కూడా అనూహ్యంగా వాయిదా పడింది. తగినంత కోరం లేకపోవడంతో సమావేశాన్ని వాయిదా వేయాల్సి వచ్చింది. టాటా సన్స్ చరిత్రలో ఇలాంటి ఘటన ఇదే తొలిసారి. సర్ రతన్ టాటా ట్రస్ట్‌కు సంబంధించిన పరిమితులు ఈ పరిణామానికి కారణమయ్యాయని సమాచారం.

మాజీ సీఎంకు ఉన్నది 67 ఎకరాలే



మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, ఆయన కుటుంబ ఆస్తులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన ఆరోపణలను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా ఖండించారు. కేసీఆర్‌కు 1,000 ఎకరాల ఫామ్‌హౌస్ ఉందంటూ ముఖ్యమంత్రి విషప్రచారం చేస్తున్నారని, ఇందుకు ఆయన తక్షణమే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. గురువారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు. కేసీఆర్‌కు ఉన్నది 1,000 ఎకరాలు కాదని, కేవలం 67 ఎకరాలు మాత్రమేనని కేటీఆర్ స్పష్టం చేశారు. ఈ విషయాన్ని స్వయంగా ముఖ్యమంత్రే అసెంబ్లీ వేదికగా అంగీకరించారని ఆయన గుర్తుచేశారు. ఈ సందర్భంగా కేటీఆర్ ముఖ్యమంత్రికి ఓ సవాల్ విసిరారు. "కేసీఆర్ పుట్టినప్పటి నుంచి ఇప్పటివరకు మా కుటుంబం ఆస్తులపై పూర్తిస్థాయి విచారణకు మేము సిద్ధం. మరి పుట్టినప్పటి నుంచి మీ ఆస్తులపై విచారణకు మీరు సిద్ధమా?" అని రేవంత్ రెడ్డిని ఆయన సూటిగా ప్రశ్నించారు. కేసీఆర్ వ్యవసాయాన్ని ప్రేమించే నిజమైన రైతు అని, ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలోనూ ఆయన సాగు చేశారని కేటీఆర్ గుర్తుచేశారు. కొందరు భూమిని ఒక వ్యాపార వస్తువుగా చూస్తే, కేసీఆర్ మాత్రం దానిని ఎంతో పవిత్రంగా భావిస్తారని పేర్కొన్నారు. చట్టబద్ధంగా కొనుగోలు చేసిన భూములపై అనవసర రాద్ధాంతం చేస్తూ రేవంత్ రెడ్డి 'సెల్ఫ్ గోల్' చేసుకుంటున్నారని ఆయన విమర్శించారు. కేసీఆర్ తండ్రికి వందల ఎకరాల ఆస్తి ఉండేదని, చింతమడకలోని తమ పాత ఇంటిని ప్రభుత్వ పాఠశాల కోసం విరాళంగా ఇచ్చారని కేటీఆర్ గుర్తుచేశారు. 22ఏ బాధితులకు బీఆర్ఎస్ పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని, ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల ముందు ఎండగడతామని ఆయన పునరుద్ఘాటించారు.

తెలంగాణలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు..



తెలంగాణలోని రెండు పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గాల ఎన్నికలకు సంబంధించి ఓటర్ల జాబితా తయారీ షెడ్యూల్‌ను కేంద్ర ఎన్నికల సంఘం విడుదల చేసింది. మహబూబ్‌నగర్-రంగారెడ్డి-హైదరాబాద్, వరంగల్-ఖమ్మం-నల్గొండ స్థానాలకు ఓటర్ల నమోదు ప్రక్రియ త్వరలోనే ప్రారంభం కానుంది. ఎన్నికల సంఘం ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం, సెప్టెంబర్ 20న ఓటర్ల నమోదుకు సంబంధించి పబ్లిక్ నోటీసు జారీ చేయనున్నారు. అప్పటి నుంచి నవంబర్ 6 వరకు అర్హులైన పట్టభద్రులు తమ ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. అనంతరం నవంబర్ 25న ముసాయిదా ఓటర్ల జాబితాను ప్రచురిస్తారు. ఈ జాబితాపై అభ్యంతరాలు, ఫిర్యాదుల స్వీకరణకు నవంబర్ 25 నుంచి డిసెంబర్ 10 వరకు గడువు ఉంటుంది. వీటిని పరిష్కరించిన అనంతరం, డిసెంబర్ 30న తుది ఓటర్ల జాబితాను విడుదల చేస్తారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఒక కీలక విషయాన్ని స్పష్టం చేశారు. గతంలో పట్టభద్రుల ఓటరుగా పేరు నమోదు చేసుకున్న వారు కూడా తప్పనిసరిగా తిరిగి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. పాత ఓటు రద్దవుతుందని, కొత్త జాబితాలో పేరు నమోదైతేనే ఓటు హక్కు వినియోగించుకోవడానికి అవకాశం ఉంటుందని వివరించారు. ప్రస్తుతం ఈ రెండు స్థానాల నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న ఎమ్మెల్సీలు వాణీదేవి, తీన్మార్ మల్లన్నల పదవీకాలం వచ్చే ఏడాది మార్చి నెలతో ముగియనుంది. ఈ నేపథ్యంలో కేంద్ర ఎన్నికల సంఘం ఓటర్ల జాబితా రూపకల్పన ప్రక్రియను ప్రారంభించింది.

పదే పదే ప్రెస్‌మీట్లు పెట్టి నిరాధార వ్యాఖ్యలు చేస్తున్నారు

-మొదటిపేజీ తరువాయి

కేసులను న్యాయస్థానం కొట్టివేసిందని గుర్తు చేశారు. గత ఐదేళ్ల పాలనలో 'జాబ్‌లెస్ క్యాలెండర్'తో యువతను మోసం చేసిన జగన్, ఇప్పుడు అత్యంత పారదర్శకంగా జరిగిన డీఎస్సీపై అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు.

కేసీఆర్ ఫామ్‌హౌస్‌పై ప్రభుత్వ దృష్టి..

-మొదటిపేజీ తరువాయి

కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య రాజకీయ వివాదం కొనసాగుతున్న తరుణంలో ఈ పరిణామం ప్రాధాన్యత సంతరించుకుంది.

జేఈఈ మెయిన్-2027 తేదీలు వచ్చేశాయి!

దేశవ్యాప్తంగా ఉన్న ఇంజినీరింగ్ కళాశాలల్లో ప్రవేశాల నిమిత్తం నిర్వహించే జాయింట్ ఎంట్రన్స్ ఎగ్జామినేషన్ (జేఈఈ) మెయిన్ - 2027 షెడ్యూల్‌ను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ) విడుదల చేసింది. విద్యార్థుల సౌలభ్యం కోసం పరీక్షల తేదీలను ముందుస్తుగానే ప్రకటించింది. వచ్చే ఏడాది కూడా ఈ పరీక్షలను రెండు విడతల్లో నిర్వహించనున్నట్లు ఎన్‌టీఏ స్పష్టం చేసింది. జేఈఈ మెయిన్ - 2027 మొదటి విడత పరీక్షలు జనవరి 22, 23, 24, 28, 29, 30 తేదీల్లో జరగనున్నాయి. ఏప్రిల్ నెలలో నిర్వహించే రెండో విడత పరీక్షా తేదీలను ఎన్‌టీఏ ఇంకా ప్రకటించాల్సి ఉంది. ఈ పరీక్షలకు సంబంధించిన రిజిస్ట్రేషన్ ప్రక్రియ 2026 అక్టోబర్ నెలలో ప్రారంభమయ్యే అవకాశం ఉందని సమాచారం. జేఈఈ మెయిన్‌తో పాటు మరికొన్ని కీలక పరీక్షల తేదీలను కూడా ఎన్‌టీఏ వెల్లడించింది. దీని ప్రకారం, యూజీసీ నెట్ (ఖ+జ చీజు) పరీక్షను 2026 డిసెంబర్ 14 నుంచి 19వ తేదీ వరకు నిర్వహించనున్నారు. అలాగే, కామన్ యూనివర్సిటీ ఎంట్రన్స్ టెస్ట్ (జఖజుఁగ్రా+) - 2027 పరీక్షలను మార్చి 1 నుంచి 5, 8, 12 నుంచి 20, 24, 25 తేదీల్లో జరపనున్నట్లు తెలిపింది. పరీక్షల తేదీలను ముందుగానే ప్రకటించడం వల్ల విద్యార్థులు తమ సన్నద్ధతను మరింత ప్రణాళికాబద్ధంగా కొనసాగించేందుకు వీలవుతుంది.

వారణాసిలో చంద్రబాబు వాగ్ధాటి..



ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పుట్టినరోజు సందర్భంగా వారణాసిలో నిర్వహించిన 'కాశీ-వాడ్‌నగర్ సేవా సంకల్ప్ అభియాన్' కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రసంగం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. రుద్రాక్ష్ కన్వెన్షన్ సెంటర్‌లో జరిగిన ఈ సభలో ఆయన తన వాగ్ధాటితో సభికులను ఉత్తేజపరిచారు. ప్రధాని మోదీ పాలన, దార్శనికత, దేశానికి అందిస్తున్న సేవలను వివరిస్తూనే, ఆంధ్రప్రదేశ్‌తో కేంద్ర ప్రభుత్వ బంధాన్ని బలంగా చాటిచెప్పారు. చంద్రబాబు ప్రసంగం ప్రారంభించకముందే రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఆయనను ప్రత్యేకంగా అభినందించడం, ప్రసంగం ముగిశాక "వెరీ వెల్... వెరీ వెల్" అంటూ ప్రశంసించడం సభలో అందరి దృష్టినీ ఆకర్షించింది. చంద్రబాబు తన ప్రసంగాన్ని హర హర మహాదేవ్ అంటూ ఆధ్యాత్మిక కోణంలో ఆరంభించడం విశేషం.

ఎఖూ మంత్రం.. సరికొత్త నినాదం

ప్రధాని మోదీ ప్రస్థానాన్ని వివరిస్తూ చంద్రబాబు 'ఎఖూ' అనే సరికొత్త మంత్రాన్ని ఆవిష్కరించారు. "ఎ అంటే మోదీ జన్మస్థలమైన వాడ్‌నగర్, ఖ అంటే ఆయన కర్మభూమి అయిన కాశీ, ూ అంటే ఆయన జన్మించిన సెప్టెంబర్ 17. ఈ 'ఎఖూ' మంత్రం ప్రజాస్వామ్యంలో అత్యంత శక్తివంతమైనది. సానుకూల దృక్పథంతో కృషి చేస్తే ఎవరైనా అత్యున్నత శిఖరాలను అధిరోహించవచ్చని మోదీ నిరూపించారు" అని చంద్రబాబు అన్నారు. సామాన్య కుటుంబంలో పుట్టి, రైల్వే స్టేషన్‌లో టీ అమ్ముతూ, కష్టపడి చదువుకుని దేశ ప్రధాని స్థాయికి ఎదగడం యువతకు స్ఫూర్తిదాయకమని కొనియాడారు.

అభివృద్ధి, సంక్షేమంలో మోదీ మార్క్

మోదీ నాయకత్వంలో గత పదేళ్లలో దేశంలో జరిగిన అభివృద్ధిని చంద్రబాబు అంకెలతో సహా వివరించారు. "మోదీ పాలనలో 25 కోట్ల మంది బహుముఖ పేదరికం నుంచి బయటపడ్డారు. 80 కోట్ల మందికి ఉచిత ఆహార ధాన్యాలు, 12 కోట్ల కుటుంబాలకు మరుగుదొడ్లు, 4 కోట్ల మందికి గృహ వసతి కల్పించారు. ప్రతి ఇంటికీ కుళాయి ద్వారా తాగునీరు అందించాలన్నది ఆయన కల. పీఎం కిసాన్ కింద 11 కోట్ల మంది రైతులకు మధ్యవర్తులు లేకుండా నేరుగా వారి ఖాతాల్లోకి నగదు బదిలీ చేశారు" అని తెలిపారు. కరోనా మహమ్మారి సమయంలో 140 కోట్ల మంది ప్రజల ప్రాణాలను కాపాడటమే కాకుండా, 100 దేశాలకు ఉచితంగా వ్యాక్సిన్లు అందించి మానవత్వాన్ని చాటుకున్నారని ప్రశంసించారు.

ఆత్మనిర్భర భారత్ నుంచి సాంకేతికత వరకు

రక్షణ రంగంలో భారత్ సాధించిన ప్రగతిని చంద్రబాబు ప్రత్యేకంగా ప్రస్తావించారు. "ఒకప్పుడు రక్షణ పరికరాలను దిగుమతి చేసుకునేవాళ్లం. కానీ నేడు మనమే సొంతంగా తయారు చేసుకుంటున్నాం. స్పేస్ టెక్నాలజీ, డ్రోన్ టెక్నాలజీ, సెమీకండక్టర్, క్వాంటమ్ టెక్నాలజీ వరకు అన్నింటిపైనా అవగాహన ఉన్న ఏకైక నేత మోదీ" అని కొనియాడారు. స్టార్టప్‌ల ద్వారా యువత ఉద్యోగాలు సృష్టించే స్థాయికి ఎదిగిందని, మహిళా సాధికారతకు -బేటీ బచావో- నుంచి -లఖ్‌పతి దీదీ- వరకు అనేక కార్యక్రమాలు చేపట్టారని గుర్తుచేశారు.

కాశీలో బాలాజీ ఆలయానికి స్థలం ఇవ్వండి

తన ప్రసంగంలో భాగంగా ఆయన అయోధ్య రామజన్మభూమి అంశాన్ని ప్రత్యేకంగా ప్రస్తావించారు. దశాబ్దాలుగా నలుగుతున్న అయోధ్య వివాదాన్ని ప్రధాని నరేంద్ర మోదీ పరిష్కరించి, రామ మందిర కలను సాకారం చేశారని చంద్రబాబు కొనియాడారు. ఈ సందర్భంగా సభికులను ఉద్దేశించి "నేను చెప్పింది నిజమే కదా?" అని ప్రశ్నిస్తూ, అందరితో "జై శ్రీరామ్" అని గట్టిగా నినాదాలు చేయించారు. దీంతో వారణాసిలోని రుద్రాక్ష్ కన్వెన్షన్ సెంటర్ ఒక్కసారిగా ఆ నినాదాలతో మార్మోగింది. ఈ సందర్భంగా చంద్రబాబు ఒక ప్రత్యేక విజ్ఞప్తి చేశారు. "నేను పవిత్రమైన తిరుమల శ్రీ బాలాజీ కొలువైన నేల నుంచి వచ్చాను. ఈ చారిత్రక కాశీ నగరంలో శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయాన్ని నిర్మించాలనుకుంటున్నాం. దీని కోసం 5 నుంచి 10 ఎకరాల స్థలాన్ని కేటాయించాలని ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌ను కోరుతున్నాను" అని అన్నారు. ఈ ప్రకటనకు సభికుల నుంచి భారీ స్పందన లభించింది. అయోధ్యలో రామమందిర నిర్మాణం చరిత్రాత్మకమని, వారసత్వ సంపదను కాపాడుతూనే అభివృద్ధిని ముందుకు తీసుకెళ్లడం మోదీకే సాధ్యమైందని చంద్రబాబు అన్నారు.

ఏపీకి అండగా ఎన్డీఏ

ఎన్డీఏ కూటమి బంధం విడదీయరానిదని చంద్రబాబు స్పష్టం చేశారు. "అమరావతి నిర్మాణం, పోలవరం ప్రాజెక్టు విషయంలో కేంద్ర ప్రభుత్వం మాకు అండగా నిలిచింది. సహకార సమాఖ్య స్ఫూర్తి మాకు కేవలం నినాదం కాదు, అది మా రోజువారీ అనుభవం. మేం కలిసే ఉన్నాం, భవిష్యత్తులోనూ కలిసే ఉంటాం. మన ఐక్యతే దేశానికి బలం" అని పునరుద్ఘాటించారు. సరైన సమయంలో, సరైన ప్రదేశంలో, సరైన నాయకుడు ఉండటం దేశానికి లభించిన గొప్ప అదృష్టమని, ఆ నాయకుడే నరేంద్ర మోదీ అని చంద్రబాబు తన ప్రసంగాన్ని ముగించారు. ఆయన ప్రసంగానికి సభికులు లేచి నిలబడి చప్పట్లతో అభినందనలు తెలిపారు.

ఏడుపు తెప్పిస్తున్న ఎర్ర బస్సు..!!



-మొదటిపేజీ తరువాయి

వెళ్లిపోతున్నాయని విద్యార్థులు చెబుతున్నారు. దీంతో సమయానికి కళాశాలకు చేరుకోలేక గంట ఆలస్యంగా తరగతులకు హాజరయ్యే పరిస్థితి ఏర్పడుతోందని, విలువైన పాఠ్య సమయాన్ని కోల్పోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు సాయంత్రం 5 గంటలకు తరగతులు ముగిసిన అనంతరం బోరంపల్లి కళాశాల సమీపంలోని బస్టాప్‌లోనూ ఇదే పరిస్థితి ఎదురవుతోందని విద్యార్థులు చెబుతున్నారు. రద్దీగా ఉన్న బస్సులు ఆపకపోవడంతో తదుపరి బస్సు కోసం 6 నుంచి 7 గంటల వరకు వేచి ఉండాల్సి వస్తోందని వాపోతున్నారు. గంటల తరబడి బస్టాప్‌లో నిలబడటం వల్ల అలసటకు గురవుతున్నామని, ఇంటికి చేరుకునే సమయానికి చదువుకునే సమయం కూడా తగ్గిపోతోందని పేర్కొంటున్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం అమల్లోకి వచ్చిన నేపథ్యంలో ఆర్టీసీ బస్సుల్లో రద్దీ పెరిగిందని ఆర్టీసీ అధికారులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో విద్యార్థుల ప్రయాణ అవసరాలను ప్రత్యేకంగా పరిగణనలోకి తీసుకుని, కళాశాల ప్రారంభం, ముగింపు సమయాలకు అనుగుణంగా బస్సులను అందుబాటులో ఉంచాల్సిన అవసరం ఉందని వారు కోరుతున్నారు. పది కిలోమీటర్ల దూరం.. గంటల నిరీక్షణ ఎందుకు? అనే ప్రశ్న విద్యార్థుల నుంచి వినిపిస్తోంది. విద్యార్థులు సమయానికి కళాశాలకు చేరుకోవడం కేవలం ప్రయాణ సౌకర్యానికి సంబంధించిన అంశం మాత్రమే కాకుండా వారి విద్యా ప్రగతికి సంబంధించిన విషయమని తల్లిదండ్రులు, కళాశాల వర్గాలు పేర్కొంటున్నాయి. బస్టాప్‌లలో బస్సులు నిలిపేలా డ్రైవర్లు, కండక్టర్లకు స్పష్టమైన సూచనలు ఇవ్వడంతో పాటు, విద్యార్థుల రద్దీకి అనుగుణంగా అదనపు సర్వీసులను ఏర్పాటు చేస్తే సమస్యకు తక్షణ పరిష్కారం లభించే అవకాశం ఉంది. కళాశాల వేళల్లో ఉదయం, సాయంత్రం పల్లె వెలుగు బస్సులతో పాటు అల్ట్రా పల్లె వెలుగు బస్సుల్లో స్టూడెంట్ బస్సు పాసులను అనుమతించాలని విద్యార్థులు విజ్ఞప్తి చేస్తున్నారు. కళ్యాణదుర్గం--బోరంపల్లి మధ్య ప్రత్యేక పల్లె వెలుగు బస్సులను నడపడం, లేదా ప్రస్తుతం నడుస్తున్న సర్వీసులను బస్టాపుల్లో అవసరాలకు అనుగుణంగా ఆపేలా చర్యలు తీసుకోవాలని విద్యార్థులు కోరుతున్నారు. దీనివల్ల విద్యార్థులు సమయానికి తరగతులకు హాజరు కావడంతో పాటు, సాయంత్రం త్వరగా ఇళ్లకు చేరుకుని చదువుపై దృష్టి సారించే అవకాశం ఉంటుందని అంటున్నారు.విద్యకు ప్రాధాన్యత ఇస్తున్న స్థానిక ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్యార్థుల ఇబ్బందులను పరిగణనలోకి తీసుకుని సంబంధిత ఆర్టీసీ, విద్యాశాఖ అధికారులతో మాట్లాడి తక్షణ చర్యలు తీసుకోవాలని విద్యార్థులు, కళాశాల యాజమాన్యం విజ్ఞప్తి చేస్తున్నాయి. చిన్నదూర ప్రయాణ సమస్యను పరిష్కరించేందుకు తీసుకునే ఒక నిర్ణయం వందలాది మంది విద్యార్థుల సమయాన్ని ఆదా చేయడంతో పాటు వారి విద్యాభ్యాసానికి ఎంతో ఉపయోగపడుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

విశ్వకర్మ స్ఫూర్తితో కూటమి పాలన..!!

-మొదటిపేజీ తరువాయి



విశ్వకర్మ సీఎం చంద్రబాబు అని కొనియారు. తెలంగాణాలోని సైబరాబాద్ నగరం నిర్మించడమే కాకుండా రాజధాని అమరావతి పనులను శరవేగంగా పూర్తి చేస్తున్నారు. రాష్ట్రంలో ప్రతి ఎకరాకూ నీరందించేలా పోలవరం సహా పలు సాగునీటి ప్రాజెక్టులను సీఎం చంద్రబాబునాయుడు నిర్మిస్తున్నారని మంత్రి సవిత తెలిపారు. బీసీల ఆత్మ గౌరవం నిలిపేలా ఆయా సామాజిక వర్గాలకు చెందిన మహానీయుల జయంతులను రాష్ట్ర పండగలుగా నిర్వహిస్తున్నారు. విశ్వకర్మ జయంతిని కూడా రాష్ట్ర పండగగా నిర్వహిస్తున్నామన్నారు. విజయవాడలో రాష్ట్ర స్థాయి జయంతిని నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

క్లీన్ అండ్ గ్రీన్ అనంత నే లక్ష్యం..!!



అనంతపురం, సెప్టెంబర్ 17 సీమ వార్త సాయంత్రం. ప్లాస్టిక్ రహిత, పరిశుభ్రమైన నగరమే మా లక్ష్యమని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. ప్రధాని మోదీ జన్మదినం సందర్భంగా గురువారం నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన 'స్వచ్ఛతా హి సేవా' ర్యాలీలో ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ తో కలిసి ఎమ్మెల్యే దగ్గుపాటి పాల్గొన్నారు. నగరపాలక సంస్థ కమిషనర్, అధికారులు, సిబ్బంది స్వచ్ఛంధ సంస్థల ప్రతినిధులతో కలిసి ఈ ర్యాలీలో పాల్గొన్నారు. పరిశుభ్రతపై టవర్ క్లాక్ వద్ద ప్రతిజ్ఞ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ స్వచ్ఛ భారత్, వికసిత భారత్ లక్ష్యంగా పెట్టుకున్న ప్రధానమంత్రి మోదీ జన్మదినం సందర్భంగా స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు చెప్పారు. 30రోజులపాటు వివిధ కార్యక్రమాలు ఉంటాయని.. ఇందులో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలన్నారు. స్వర్ణాంధ్ర, స్వచ్ఛాంధ్ర లక్ష్యానికి అనుగుణంగా ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రతి 3వ శనివారం విభిన్నమైన కార్యక్రమాలు చేపట్టేలా చూస్తున్నారన్నారు. ఒక్కో శనివారం ఒక్కో థీమ్ తో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారన్నారు. గత ప్రభుత్వంలో కోటి 85లక్షల టన్నుల చెత్త పెట్టిపోతే దాన్ని తీసివేసే బాధ్యత కూటమి ప్రభుత్వం తీసుకుందన్నారు. అనంతపురం నగరంలోని డంపింగ్ యార్డ్ లో 3లక్షల టన్నుల ఉండిపోయిందని.. దీనిని పూర్తిగా తొలగిస్తున్నామన్నారు. ఇప్పటికే 2లక్షల టన్నుల చెత్త తీసివేశామని.. త్వరలోనే మిగిలింది కూడా తీసి వేసి ఇక్కడ ఫ్రెష్ వేస్ట్ మేనేజ్మెంట్ ప్లాంట్ ఏర్పాటు చేస్తామన్నారు. అలాగే మిగిలిన స్థలంలో పార్కు ఏర్పాటు చేస్తామన్నారు. ప్రభుత్వ పరంగా అన్ని కార్యక్రమాలు చేస్తున్నా.. ప్రజల్లో చైతన్యం రావాలన్నారు. నా ఇల్లు, నా వీధి, నా నగరం, నా రాష్ట్రం, నా దేశం పరిశుభ్రంగా ఉండాలనేది ప్రతి ఒక్కరిలో ఉంటేనే స్వచ్ఛ భారత్ సాధ్యమని ఎమ్మెల్యే దగ్గుపాటి అన్నారు.

- ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ప్రధాని మోదీ లక్ష్యానికి అనుగుణంగా ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పని చేస్తున్నారని అన్నారు. స్వచ్ఛత హి సేవ కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాలకు ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరం అని, ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు, పరిశుభ్రత ప్రాముఖ్యతను తమ పిల్లలకు కూడా నేర్పించాలన్నారు. స్వచ్ఛతా హి సేవా కార్యక్రమాలు గ్రామస్థాయి నుంచి జరుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ కమిషనర్ జస్వంత్, ఎంహెచ్ వో రాజా రవీంద్ర, నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

సీమ వార్త సాయంకాలం
గురువారం 17
సెప్టెంబర్ 2026

అట్టహాసంగా ప్రధాని మోడీ జన్మదిన వేడుకలు





సోమందేపల్లి సెప్టెంబర్ 17 సీమ వార్త సాయంకాలం మండల కేంద్రంలోని ఎన్టీఆర్ సర్కిల్ వద్ద గురువారం బిజెపి యువ నాయకుడు పార్థసారథి రెడ్డి ఆధ్వర్యంలో భారతదేశం ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. శ్రీ సత్యసాయి జిల్లా బీజేపీ పార్టీ అధ్యక్షులు జీఎం శేఖర్ ఆదేశాలతో వేద వ్యాస్, బీజేపీ కన్వీనర్ మంజునాథ్, జనసేన గంగాధర్, ఎర్రిస్వామి, బీజేపీ, తెదేపా, జనసేన నాయకులు, కార్యకర్తల మధ్య కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. వేద వ్యాస్ మాట్లాడుతూ నరేంద్ర మోడీ భారత ముద్దుబిడ్డ మాత్రమే కాకుండా ప్రపంచం గర్వించదగ్గ అగ్రగామి నాయకుడిని కొనియాడారు. కులాలు మతాలు రాజకీయ పార్టీలకు అతీతంగా దేశ శ్రేయస్సు సనాతన ధర్మ పరిరక్షణ భద్రత కోసమే నిరంతరం శ్రమిస్తున్న ఏకైక దూరదృష్టి కలిగిన నాయకుడు నరేంద్ర మోడీ అని కొనియాడారు. గత పది సంవత్సరాలుగా ఆయన అందిస్తున్న అసమాన సేవలు దృఢ నాయకత్వం వల్ల ప్రపంచ వేదికలపై భారత దేశ కీర్తి ప్రతిష్టలుమారుమూరుతున్నాయని అన్నారు. ఆయనకు భగవంతుడు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఆయన నాయకత్వంలో దేశం మరింత ఉన్నత స్థాయికి చేరాలని ఆకాంక్షించారు. పార్థసారథి రెడ్డి మాట్లాడుతూ నేడు ప్రపంచం భారత్ వైపు చూస్తోంది అంటే దానికి కారణం ప్రధాని మోడీ చేస్తున్న సంక్షేమ పథకాలే అని పేర్కొన్నారు. రానున్న రోజులలో భారత్ మరింత బలమైన దేశం గా అవతరించబోతోదన్నారు. ప్రధానమంత్రి మోడీ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని ఈ రోజు సాయంత్రం 6 గంటల నుండి 7 గంటల వరకు ప్రతి ఒక్కరు తమ ఇళ్ల వద్ద ఆశీర్వాద దీపాలు వెలిగించి ఆ దేవుడు ఆశీస్సులు కోరాలని పిలుపునిచ్చారు. అనంతరం 400 మందికి అన్నదానం చేశారు.

వంకను సైతం వదలని వైనం!

ప్రభుత్వ వంక పోరంబోకే టార్గెట్.. 3 దశాబ్దాల ఈత చెట్లు నరికి, కాల్చి కబ్జా!


ఫిర్యాదు చేసినా స్పందించని అధికార యంత్రాంగం





తాడిపత్రి, సెప్టెంబర్ 17 సీమ వార్త సాయంత్రం: తాడిపత్రి మండలం బోగసముద్రం గ్రామంలో ప్రభుత్వ భూముల అక్రమణ పర్వం కొనసాగుతోంది. ఏకంగా ప్రభుత్వ వంక పోరంబోకు భూమిని సైతం వదలకుండా కొందరు వ్యక్తులు కబ్జా చేస్తున్న తీరు స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. సర్వే నెం. 381 లో ఉన్న ప్రభుత్వ వంక పోరంబోకు భూమిలో గత మూడు దశాబ్దాలుగా ఉన్న ఈత చెట్లను కొందరు వ్యక్తులు నరికి, కాల్చివేసి చదును చేస్తున్నారు. ఈ వంక భూమికి తూర్పున ఉన్న సర్వే నెం. 384 లో వరదాయపల్లికి చెందిన సిద్ధవటం రామలక్ష్మమ్మకు చెందిన పట్టా భూమి ఉంది. వరద నీటి నుండి తమ భూమిని కాపాడుకునేందుకు ఆమె తండ్రి తాతల కాలం నుండి ఈ ఈత చెట్లను కాపాడుతూ వస్తున్నారు. అయితే బోగసముద్రానికి చెందిన కొందరు వ్యక్తులు ప్రభుత్వ వంకను ఆక్రమించేందుకు గత ఆరు నెలలుగా ప్రయత్నిస్తున్నారు. ఫిబ్రవరి నెలలో జేసీబీ లతో చెట్లను తొలగించగా, బాధితురాలు కలెక్టర్ కు ఫిర్యాదు (అర్జీ నెం: ఏటీపీ /2026020210422) చేశారు. దీనిపై తాడిపత్రి తహసీల్దార్ విచారణ జరిపి "ఇది ప్రభుత్వ వంక పోరంబోకే, ఎవరూ సాగు చేయరాదు" అని ఎండార్స్ మెంట్ ఇచ్చారు.అయినప్పటికీ అధికారుల ఆదేశాలను బేఖాతరు చేస్తూ, తాజాగా మళ్లీ అదే స్థలంలో దుక్కి దున్ని, మిగిలిన ఈత మొదళ్లను కాల్చివేస్తున్నారు. ఫిర్యాదు చేసినా రెవెన్యూ యంత్రాంగం పట్టించుకోకపోవడంతో అక్రమార్కుల ఆగడాలు రోజురోజుకూ పెరుగుతున్నాయని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ వంకను కబ్జా చేస్తే వర్షాకాలంలో వరద ముంపు తప్పదని, వెంటనే జిల్లా ఉన్నతాధికారులు స్పందించి సర్వే నెం. 381 ప్రభుత్వ భూమిని పరిరక్షించి, చెట్లను నరికిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, అదే స్థలంలో చెట్లు నాటలని బాధితులు, గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

వరసిద్ధి వినాయక స్వామి బ్రహ్మోత్సవాల్లో కార్యక్రమాలు



మడకశిర సెప్టెంబర్ 17 సీమ వార్త సాయంకాలం కానిపాకం వరసిద్ధి వినాయక స్వామికి శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి (ఇంద్రకీలాద్రి) విజయవాడ ట్రస్ట్ బోర్డు చైర్మన్ బొర్రా రాధాకృష్ణ గాంధీ, ఈవో , ఆధ్వర్యంలో శ్రీ వరసిద్ధి వినాయక స్వామి బ్రహ్మోత్సవాలు లో భాగంగా స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించడం జరిగింది.. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ బోర్డు సభ్యులు, రాఘవ రాజు దంపతులు, శ్రీనివాసరావు, వెంకట రమణారావు, సరిత, భూలక్ష్మి, శ్రావణి దంపతులు, పార్వతీ హుస్సేన్, పద్మ శేఖర్ సరోజినీ దేవి, కళావతి, శంకర్ బాబు, అర్చక స్వాములు, సంబంధిత అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొని స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించడం జరిగింది.. తదుపరి దుర్గా మల్లేశ్వర స్వామి ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ ఆధ్వర్యంలో కలియుగ ప్రత్యక్ష దైవం వెంకటేశ్వర స్వామిని దర్శించుకోవడానికి విజయవాడ శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి ట్రస్ట్ బోర్డు సభ్యులు వెళ్లడం జరిగింది..

భారతదేశ విశ్వకర్మ మోడీ.

.....విశ్వకర్మ జయంతి, ప్రధాన మంత్రి మోడీ జన్మదిన వేడుకలు.





కదిరి సెప్టెంబర్ 17 సీమ వార్త సాయంత్రం. విశ్వకర్మ జయంతి మరియు భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదిన సందర్భంగా ధనుంజయ ఆధ్వర్యంలో విశ్వకర్మ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి హసనాపురం చంటి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన విశ్వకర్మ భగవానుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి, విశ్వకర్మ వృత్తిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం హసనాపురం చంటి మాట్లాడుతూ దేశ అభివృద్ధిలో సంప్రదాయ చేతివృత్తిదారుల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. విశ్వకర్మ వృత్తిదారుల ఆర్థిక సాధికారత కోసం కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి విశ్వకర్మ యోజనను అమలు చేస్తోందని తెలిపారు. ఈ పథకం ద్వారా సంప్రదాయ వృత్తి దారులకు నైపుణ్య శిక్షణ, ఆధునిక పనిముట్లు, రుణ సదుపాయం తదితర ప్రయోజనాలు అందు తున్నాయని పేర్కొన్నారు. ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని దేశ ప్రజల సంక్షేమం కోసం ఆయన చేస్తున్న సేవలను కొనియాడారు. విశ్వకర్మ వృత్తిదారులు ప్రధానమంత్రి విశ్వకర్మ యోజనను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో విశ్వకర్మ సంఘం నాయకులు, బీజేపీ సీనియర్ నాయకులు ఉత్తమ రెడ్డి, సుదర్శన్, జిల్లా మీడియా ఇంచార్జ్ ఆంజనేయులు, జిల్లా ఉపాధ్యక్షులు మేకల నాగార్జున, నంది శెట్టి బాబు, ఓబుళరెడ్డి , దుర్గేష్ , వెంకటేష్ కార్యకర్తలు, వృత్తిదారులు మరియు స్థానికులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్య పరిష్కారం



మడకశిర సెప్టెంబర్ 17 సీమ వార్త సాయంకాలం నియోజకవర్గ పరిధిలోని గుడిబండ మండలం గుడిబండ పంచాయతీలో గత వారం నుండి మోటర్ కాలిపోయి , వడ్రహట్టి, ఎస్సీ కాలనీలకు నీటి సరఫరా నిలిచిపోయింది. విషయము తెలుసుకున్న గుడిబండ యూనిట్ ఇంచార్జ్ జనార్ధన్, జనసేన అధ్యక్షుడు మంజునాథ్, పంచాయతీ సెక్రెటరీ సిబ్బందితో మాట్లాడి మోటార్ రిపేర్ చేయించి దగ్గరుండి నీటి సరఫరా చేయటం జరిగింది . ఈ సహాయ సహకారం అందించిన పంచాయతీ సెక్రెటరీ కి సిబ్బంది కి ధన్యవాదాలు తెలుపుతున్నాము . ఈ కార్యక్రమంలో యూనిటీ ఇంచార్జ్ జనార్ధన్ జనసేన అధ్యక్షుడు మంజునాథ్ పాల్గొన్నారు.

తాడేపల్లి సెంట్రల్ ఆఫీస్ లో... సజ్జల తో నీలే.

సజ్జల రామకృష్ణారెడ్డితో భేటీ ఐన...గోరంట్ల నీలే రంగారెడ్డి.



గోరంట్ల సెప్టెంబర్ 17 సీమ వార్త సాయంత్రం. తాడేపల్లిలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ స్టేట్ కో-ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.ఈ సందర్భంగా పెనుకొండ నియోజకవర్గంలో జరుగుతున్న ప్రస్తుత రాజకీయ పరిణామాలు, పార్టీ కార్యకర్తలు ఎదుర్కొంటున్న సమస్యలు, నియోజకవర్గంలోని పలు అంశాలపై సజ్జల రామకృష్ణారెడ్డి తో చర్చించడం జరిగింది.నా కోసం సుమారు 15 నిమిషాల సమయం కేటాయించి, సమస్యలను ఓపికగా విని, వాటిపై చర్చించిన సజ్జల రామకృష్ణారెడ్డి కి హృదయపూర్వక ధన్యవాదాలు.

శుభ కార్యక్రమానికి హాజరైన మాజీ ఎమ్మెల్సీ గుండుమల



మడకశిర సెప్టెంబర్ 17 సీమ వార్త సాయంకాలం మైనారిటీ సోదరుడి కుమార్తె వివాహ వేడుకల్లో టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి హాజరయ్యారు. వివరాలకు వెళితే మండల పరిధిలోని యు.రంగాపురం గ్రామానికి చెందిన టీడీపీ మైనారిటీ నాయకుడు ఇమామ్ కుమార్తె వివాహ వేడుకలు కర్ణాటక రాష్ట్రంలోని హోసకర హెచ్ఎస్ఆర్ సముదాయ భవన్‌లో గురువారం ఘనంగా జరిగాయి. ఈ వివాహ వేడుకకు టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి, వారి వైవాహిక జీవితం సుఖసంతోషాలతో సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఒక్కలిగా కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

అగ్ర పీఠంపై... మోడీ ప్రయాణానికి 25 ఏళ్ళు.

గోరంట్లలో ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు... హాజరైన కూటమి నేతలు.





గోరంట్ల సెప్టెంబర్ 17 సీమ వార్త సాయంత్రం. ప్రధానమంత్రి నరేంద్ర దామోదర్ దాస్ మోడీ 76 వ పుట్టినరోజు సందర్భంగా గోరంట్ల పట్టణం లో భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు గోరంట్ల మోహన్ శేఖర్ ఆదేశాల మేరకు మండల శాఖ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి అదే విధంగా అన్నదాన కార్యక్రమం చేసి ప్రధాన మంత్రి పుట్టినరోజు మండల అధ్యక్షులు బోయ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకుడు పాల్గొని వారు మాట్లాడుతూ నరేంద్ర మోడీ గారు 13 సంవత్సరాల ముఖ్యమంత్రిగా 12 సంవత్సరాలు ప్రధానమంత్రిగా 25 సంవత్సరాలుగా నిర్విగంగా రాజ్యాధికారంలో కొనసాగుతూ మన దేశాన్ని ప్రపంచ దేశాలకు అగ్రగామిగా నిలిచిన దేశంలో అనేక సంస్కరణలను నేరుగా ప్రజలకు అందేలా ఇచ్చిన ఘనత మన విశ్వం గురువు నరేంద్ర మోడీ గారికి చెందుతుందని ఆయన గురించి కొనియాడారు పాల్గొన్న వారు టిడిపి మండల కన్వీనర్ బాలకృష్ణ చౌదరి జనసేన మండల కన్వీనర్ సంతోష్ బిజెపి సీనియర్ నాయకులు మేదర శ్రీనివాసులు శంకర్ రెడ్డి నాగరాజ్ యాదవ్, జగన్, వెంకటా చలము షబ్బీర్ భాష టిడిపి నాయకులు హస్తకళ డైరెక్టర్ సోమశేఖరు,నిమ్మల శ్రీధర్, మాజీ సర్పంచ్ ఉత్తమ రెడ్డి మాజీ ఎంపీపీ విద్యాధరణి పసుపులేటి శ్రీనివాసులు బెల్లాల చెరువు చంద్ర గిరిధర్ గౌడ్ వడల్ చంద్ర రెడ్డి, అజంతుల్లా వెంకటేష్ గాజుల రమేష్ సి ఆర్ రెడ్డి జనసేన జిల్లా కార్యదర్శి సురేష్ బిజెపి నాయకులు శంకర్ అశోక్ గంగాధర్, లక్ష్మిరెడ్డి, సాయినాథ్ రెడ్డి, హేమంత్, కొర్రు ఆంజనేయులు, నగేష్, లక్ష్మీదేవి, రామాంజనమ్మ, శాంతమ్మ, అలివేలమ్మ తదితరులు పాల్గొన్నారు

బిసనవారి పల్లి లో ఘనంగా వినాయక నిమర్జనం.



తనకల్లు, సెప్టెంబర్ 18 సీమ వార్త సాయంత్రం. తనకల్లు మండలం టీ. సదుం పంచాయతీ బిసనవారి పల్లి లో వినాయక నిమజ్జనం అత్యంత వైభవంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు ఈ సమావేశంలో శ్రీ వినాయకుడు దగ్గర ఉంచిన లడ్డు వేలం పాట పాడడం జరిగింది ఈ వేలం పాట 16,516/- వేల రూపాయలకు బిసనవారి పల్లి కి చెందిన రంగోల్ల రామన్న కుమారుడు రంగొల్ల సుధాకర్ దక్కించుకున్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ వేలం పాటలో ఆ గణనాధుని లడ్డు దొరకడం ఎంతో పుణ్యం అని అన్నారు. అనంతరం వినాయక శోభయాత్రలో కోలాటాలు మరియు గణపతి బప్పా మోరియా అనే నినాదాల మధ్య ఊరేగింపు ఘనంగా కొనసాగించారు భక్తిశ్రద్ధలతో మహిళలు పిల్లలు యువకులు భారీగా తరలివచ్చి ప్రతి ఒక్క ఇంటి వారు టెంకాయ కర్పూర హారతులు ఇచ్చి తమ కష్టాలను తొలగించి వచ్చే ఏడాది మళ్ళీ శుభాలను ప్రసాదించాలని మొక్కుకున్నారు

సత్యసాయి సమ్మర్ స్టోరేజ్‌కు గండి..

20 ఎకరాల్లో పంట నష్టం

...గండిని పూడ్చేందుకు హుటాహుటిన చర్యలు..

ఘటన స్థలానికి చేరుకున్న నాయకులు, రైతులు



డి.హీరేహాళ్ సెప్టెంబర్ 17 సీమవార్త సాయంత్రం: మండలంలోని గోడిసలపల్లి గ్రామ సమీపంలో ఉన్న శ్రీ సత్యసాయి సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్‌కు గురువారం తెల్లవారుజామున గండి పడింది. దీంతో స్టోరేజ్‌లోని నీరు భారీగా పొలాల్లోకి ప్రవహించడంతో సుమారు 20 ఎకరాల్లో పంటలు నీటమునిగినట్లు రైతులు తెలిపారు. ఉదయం 5.30 గంటల సమయంలో పొలాలకు వెళ్లిన రైతులు గండిని గుర్తించి గ్రామస్తులకు సమాచారం అందించారు. వెంటనే అప్రమత్తమైన రైతులు, గ్రామస్తులు హిటాచీ, జేసీబీలను ఏర్పాటు చేసి గండిని పూడ్చేందుకు చర్యలు చేపట్టారు. సమాచారం అందుకున్న నాయకులు, ప్రజాప్రతినిధులు ఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. నీటి ప్రవాహాన్ని అరికట్టేందుకు చేపడుతున్న పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మార్కెట్ యార్డ్ చైర్మన్ ఉండాల హనుమంత్ రెడ్డి, పంచాయతీ సెక్రెటరీ వేణుగోపాల్ రెడ్డి, టీడీపీ నాయకుడు ఉండాల శ్రీకాంత్ రెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ రవీందర్ రెడ్డి, బీజేపీ నాయకులు తిమ్మారెడ్డి, సిద్ధారెడ్డి, మర్తాలవన్నారెడ్డి, కృష్ణాపురం గంగారెడ్డి, బండి హనుమంతరెడ్డి, గాజుల మంజు, తిప్పేస్వామితో పాటు రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు. స్టోరేజ్‌కు శాశ్వత మరమ్మతులు చేపట్టి భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని, పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు కోరారు.

Printed, Pulished, Owned by BEEREA ESWARAYYA & Printed at M/S ESWAR Offset Printers D.No. 1-1756, Chowdeswary Colony, Gorantla, Sri Sathya Sai (Dt)A.P.
RNI No: APTEL /25/A2860 & Published at D.No. 1-1756, Chowdeswary Colony, Gorantla, Sri Sathya Sai (Dt)A.P. Editor B. ESWARAYYA Cell :9490860881